జగనన్నే మళ్లీ రావాలి


గుంతకల్లులో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ భవాని


గుత్తి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, ప్రజాప్రతినిధులు


బీకేఎస్ మండలం వడియంపేటలో జెండా ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు


తాడిపత్రి మండలం దిగువపల్లిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

పెద్దపప్పూరు: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెట్టాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిగా రావాలని వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. సోమనపల్లిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథరెడ్డి, ఎంపీపీ వెంకటరామి రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ పెద్దిరెడ్డి, ఎంపీటీసీ నారాయణ, కో–ఆప్షన్ సభ్యులు హాజీవలి, ధర్మాపురం సర్పంచు రమేష్ నాయుడు నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.

గుత్తి: మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు సచివాలయంలో మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్ బీ, వైస్ చైర్‌పర్సన్ బిందె వరలక్ష్మి, కమిషనర్ శ్రీనివాసులు ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ వన్నూర్ బీ, వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్‌పర్సన్ వరలక్ష్మి, పట్టణ సచివాలయ కన్వీనర్ రంగస్వామి లబ్ధిదారులు వివరాలతో ఏర్పాటు చేసిన బోర్డును పరిశీలించారు. సచివాలయ ఆవరణలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. పట్టణ కన్వీనర్ పీరా, జిల్లా నాయకులు గురు ప్రసాద్‌యాదవ్, మధుసూదన్ రెడ్డి, రాజ్‌కుమార్ రెడ్డి, సీవీ రంగారెడ్డి, మధు పట్టణ సచివాలయ కన్వీనర్ రంగస్వామి, కౌన్సిలర్లు ఫరూక్, కేవీ రమణ, వరదరాజులు, నరేష్, వాల్మీకి శివ పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: వడియంపేటలోని సచివాలయంలో మంగళవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్ గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఆలూరి రమణారెడ్డి, సర్పంచులు నాగిరెడ్డి, ఎర్రిస్వామి, నాగార్జున వైస్ ఎంపీపీ రామగోపాల్, మండల కన్వీనర్ నరేష్, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

యల్లనూరు: బొప్పేపల్లి సచివాలయంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని సర్పంచు లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు చిన్నసుబ్బిరెడ్డి అధికారులు పాల్గొన్నారు.

గార్లదిన్నె: మర్తాడు గ్రామ సచివాలయంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచు వరలక్ష్మి, మండల కన్వీనర్ నరేంద్ర రెడ్డి, ఎంపీపీ వెంకటనారాయణ, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, నాయకులు తాతిరెడ్డి, గోపాల్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, గంగాధర్, పాల్గొన్నారు.

యాడికి: నిట్టూరు గ్రామ సచివాలయంలో మంగళవారం చిక్కేపల్లె సర్పంచు నాగలక్షుమ్మ ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయ ఏఓ నాగేశ్వరరెడ్డి, నాయకులు రామాంజుల రెడ్డి, జయక్రిష్ణ, అశోక్ రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ శివప్రసాద్ పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : రావులుడికి సచివాలయం వద్ద మంగళవారం సర్పంచ్ రంగేశ్వరరెడ్డి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు లక్ష్మీ రంగారెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ వేణు గోపాల్ పాల్గొన్నారు.

తాడిపత్రిటౌన్: దిగువపల్లిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ రమణమ్మ, నాయకులు వెంకటరామిరెడ్డి, మోహన్ రెడ్డి, క్రిష్ణారెడ్డి, పాపిరెడ్డి, వీరనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లుటౌన్: 17వ వార్డులో మంగళశారం వార్డు కౌన్సిలర్ కెవి.నాగరత్న ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్.భవాని సచివాలయం బయట పార్టీ జెండాను ఆమె ఎగురవేసి వందనం చేశారు. వార్డు ఇన్‌ఛార్జ్ కెవి.వాసు, పార్టీ బీసీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.రామలింగప్ప, మెప్మా టీపీఆర్‌ఓ మోహన్, జేసీఎస్ పట్టణ కన్వీనర్ జింకల రామాంజనేయులు పాల్గొన్నారు.

గుత్తి రూరల్: కొజ్జేపల్లిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, సర్పంచ్ మజ్జిగగోపాల్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ సునీలయాదవ్, నాయకులు మల్లయ్యయాదవ్, విశ్వనాథ్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌యాదవ్, రామరంగారెడ్డి, హాజీమలంగ్ బాబా పాల్గొన్నారు.

పామిడి: జీ కొట్టాల గ్రామంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, బీసీ సెల్ పట్టణ కన్వీనర్ చీమల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే పేదల అభ్యున్నతి


తరిమెలలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

● ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో సంక్షేమ పథకాల ద్వారా పేదలు ఆర్థికాభివృద్ధి సాధించారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. మంగళవారం తరిమెల, చింతమేకలపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డితో కలిసి ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు చెప్పిన వారికే పథకాలు అందేవన్నారు. కానీ జగనన్న పాలనలో కుల, మత, పార్టీ భేదం లేకుండా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. టీడీపీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 600 హామీలను ఏ ఒక్కటీ నేరవేర్చలేదన్నారు. జగనన్న పాలనలో ఇచ్చిన ఎన్నికల హామీలను 99 శాతం నేరవేర్చరన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈసందర్భంగా స్థానికులు పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రమీల, డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, ఎంపీపీ యోగేశ్వరి, సర్పంచ్ ఓబిలేసు, ఎంపీటీసీ రమేష్, గాండ్ల కార్పొరేషన్ డైరెక్టర్ నరసయ్య, మైనింగ్ డైరెక్టర్ జయప్రద, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నగేష్, నాయకులు కంచిరెడ్డి భాస్కర్‌రెడ్డి, బాలిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ఎల్లారి గోకుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి


9వ వార్డులో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుత్తి: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 9, 24వ వార్డుల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేతో పాటు గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతి రెడ్డి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్‌రెడ్డికి ప్రజలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. వారు మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, ఎంపీపీ విశాలాక్షి, మార్కెట్ యార్డు చైర్మన్ సునీలా యాదవ్, సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనపీరా, వైస్ చైర్ పర్సన్ వరలక్ష్మి, మాజీ జెడ్పీటీసీ ప్రవీణ్‌కుమార్ యాదవ్, కౌన్సిలర్లు పుష్పావతి, లక్ష్మీరాణి, జిల్లా కార్యదర్శులు గురుప్రసాద్‌రెడ్డి, రాజ్‌కుమార్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ మల్లయ్యయాదవ్, రామసుబ్బారెడ్డి, పట్టణ, మండల సచివాలయ కన్వీనర్లు రంగస్వామి, సుభాష్‌రెడ్డి ఇంటింటికీ తిరిగి సంక్షేమ లబ్ధిని వివరించారు. ఈసందర్భంగా స్థానికులు పలు సమస్యలు తెలియజేయగా వెంటనే వాటిని పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగాలంటే జగనన్న మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. ఈసందర్భంగా పలువురు పేదలకు ఎమ్మెల్యే ఆర్థికసాయం అందించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ జిల్లా నాయకులు భీమలింగ, సీవీ రంగారెడ్డి, బేదల వెంకటరాముడు, జీపు రమణ, రమేష్‌రెడ్డి, జనా, సీనియర్ నాయకులు మల్లికార్జున, హరినాథ్‌రెడ్డి, అంగడి వలి, మురళి ఆచారి, కౌన్సిలర్లు వరదరాజులు, వెంకట సుబ్బయ్య, కేవీ రమణ, నరేష్, వార్డు ఇన్‌చార్జ్‌లు వెల్డింగ్ రవూఫ్, హమాలి రామాంజి, అరటి పండ్ల చంద్ర, సునీల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రికి పట్టిన చీడపురుగు జేసీ ప్రభాకర్‌రెడ్డి


మాట్లాడుతున్న జాన్సన్

తాడిపత్రిటౌన్: 'తాడిపత్రి నియోజకవర్గానికి పట్టిన చీడపురుగువి. నీ చరిత్ర నువ్వు మరిచిపోవచ్చు తాడిపత్రి ప్రజలకు గుర్తుంది. ట్రాన్స్‌కో కారాయలయం ఎదురుగా నువ్వు సారా గోడౌన్ నడపలేదా. మీ ఇంటి వెనుక లాయర్ ఇంట్లో దొరికిన సారా మీదే కదా' అంటూ మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డిపై మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జాన్సన్ ధ్వజమెత్తారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. చౌకధాన్యపు డిపో గోదాములో సరుకుల మాయంపై బాధ్యులెవరో తెలుసుకోకుండా జేసీ ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డితోపాటు తనపై నిందలు వేసి రాజకీయ లబ్ధి పొందాలనుకుంటున్నారని మండిపడ్డారు. ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్‌కు గోదాములో నిల్వలకు ఏం సంబంధమని ప్రశ్నించారు. ప్రభుత్వం ఆన్‌లైన్ సిస్టమ్ ద్వారానే సరుకులు సరఫరా చేస్తోందని, అధికారులు, లబ్ధిదారులు వేలిముద్రలు వేస్తేనే సరుకులు సరఫరా అవుతాయన్నారు. ఈ మాత్రం అవగాహన లేకుండా ఎలా మాట్లాడుతరన్నారు. నువ్వు మున్సిపల్ చైర్మన్ హోదాలో రామచంద్రలాడ్జి ముందున్న చర్చి స్థలాన్ని సాలమన్, రాజులను అడ్డుపెట్టుకొని స్వాధీనం చేసుకొవడానికి ప్రయత్నించలేదా అని ప్రశ్నించారు. నిజాలు మాట్లాడి మంచి పనులు చేస్తే ప్రజలు నమ్ముతారని, అబద్ధాలు మాట్లాడి ప్రజల్లో చులకన కావొద్దని హితవుపలికారు. వక్ఫ్‌బోర్డ్ సెక్రటరీ బాబా ఉన్నారు.

డిపాజిట్ల సేకరణపై ప్రచారం


పోస్టర్లను విడుదల చేస్తున్న ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, మాజీ చైర్మన్ వీరా

పామిడి: ఏడీసీసీ బ్యాంకు డిపాజిట్ల సేకరణకు మంగళవారం ఆ బ్యాంకు చైర్‌పర్సన్ ఎం లిఖిత ఆధ్వర్యంలో మాజీ చైర్మన్ ఎం వీరాంజనేయులు, బ్యాంకు సిబ్బంది ముమ్మర ప్రచారం చేశారు. స్థానిక మెయిన్ బజార్‌వీధిలోని ఈ ప్రచారంలో బ్యాంకు డిపాజిట్ల సేకరణకు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. బ్యాంకు మేనేజర్ జానకిరామిరెడ్డి, సిబ్బంది సునిత పాల్గొన్నారు.

మాలధారులకు భిక్ష

తాడిపత్రి అర్బన్: శివాలయం వీధిలోని అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం అయ్యప్ప, శివ దీక్షాపరులకు భిక్ష ఏర్పాటు చేశారు. ఆలయంలోని స్వామి మూలవిరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రైల్వే బ్రిడ్జి పనుల అడ్డగింత


రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులను అడ్డుకుంటున్న రైతులు

గుంతకల్లు రూరల్: వైటీ చెరువు సమీపంలో జరుగుతున్న రైల్వే బ్రిడ్జి పనులను రైతులు అడ్డుకున్నారు. బ్రిడ్జి కారణంగా దాదాపు 300 ఎకరాలకు వెళ్లే దారి మూసుకుపోతుంది. దీంతో తమ పొలాలకు వెళ్లేందుకు దారి ఉండేలా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలంటూ రైతులు కోరారు. వివరాలు.. వైటీ చెరువు గ్రామానికి ఉత్తర భాగాన గుంతకల్లు–గుత్తి రైల్వే స్టేషన్‌లను కలుపుతూ రైల్వే లైన్ ఉంది. రైల్వే ట్రాక్ 422 కిలోమీటర్ రాయి వద్ద రైల్వే అధికారులు రైల్వే గేటు ఏర్పాటు చేశారు. ఆ గేటు ద్వారానే ఇన్ని రోజులు గ్రామ రైతులు తమ పొలాలకు రాకపోకలు సాగిస్తూ వచ్చారు. కాగా ఇటీవల రైల్వే అధికారులు గేటు స్థానంలో బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. బ్రిడ్జి నిర్మాణంతో రైల్వే ట్రాక్ అటువైపున ఎడమ వైపుకు ఉన్న దాదాపు 300 ఎకరాలకు రస్తా లేకుండా పోయే ప్రమాదం ఏర్పడింది. ఆరు నెలలుగా బాధిత రైతులు రైల్వే అధికారుల చుట్టూ తిరుగుతూ వచ్చారు. వారు పట్టించుకోకపోవడంతో రైతులు తమ సమస్యను ఎమ్మెల్యే వైవీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన బాధిత రైతులతో కలిసి డీఆర్‌ఎంను కలిసి సమస్యను విన్నవించారు. బ్రిడ్జి నిర్మాణం చేపట్టినప్పటికీ రైతులు పొలాలకు వెళ్లేందుకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలంటూ విన్నవించారు. ఈ క్రమంలో బ్రిడ్జి నిర్మాణం పనులు జోరుగా సాగుతుండటం, గత రెండు నెలలుగా తమ పొలాలకు దారులు మూసుకుపోవడంతో విసిగిపోయిన రైతులు మంగళవారం ఏకంగా బ్రిడ్జి నిర్మాణ పనులను అడ్డుకున్నారు.

బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలి

గార్లదిన్నె: మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో బడి బయట పిల్లల్ని బడిలో చేర్పించాలని ఎంఈఓలు చంద్రనాయక్, వెంకటరమణనాయక్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జెడ్పీ హైస్కూల్లో ఏడాది ప్రణాళిక, పాఠశాల అభివృద్ధి, సూక్ష్మ ప్రణాళికపై హెచ్ఎంల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ రోజూ విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. పిల్లలకు సీడబ్ల్యూఎస్ఎన్ అలవెన్స్ అందజేస్తామన్నారు. జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం సుంకన్న, సీఆర్ఎంటీ వెంకటరాముడు పాల్గొన్నారు.

మినార్ నిర్మాణానికి ఆర్థికసాయం


నగదు అందిస్తున్న ఆలూరు రమణారెడ్డి

బుక్కరాయసముద్రం: పొడరాళ్ల గ్రామంలో ముస్లింల విజ్ఞప్తి మేరకు వైఎస్సార్ సీపీ నేత ఆలూరి రమణారెడ్డి రూ.30 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆలూరు రమణారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి నియోజకవర్గాన్ని ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంలో ఆలయాలు, మసీదులు, చర్చిల అభివృద్ధికి ఇతోధికంగా సాయం అందిస్తోందన్నారు. ఇందులో భాగంగా పొడరాళ్ల గ్రామంలో మసీదు మినార్ నిర్మాణానికి సాయం అందించామన్నారు. జెడ్పీటీసీ భాస్కర్, వైస్ ఎంపీపీ రామగోపాల్, సర్పంచులు నాగిరెడ్డి, ఎర్రిస్వామి, కొత్తపల్లి నాగలింగారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, నాయకులు సాకే లక్ష్మి నారాయణ, బోయ తిరుపాలు, రసూల్, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సివిల్ సప్లయీస్ గోడౌన్‌లో విజిలెన్స్ తనిఖీలు


తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ అధికారులు

శింగనమల: స్థానిక సివిల్ సప్లయీస్ గోడౌన్‌లో మంగళవారం సాయంత్రం విజిలెన్స్ అధికారులు దాడులు చేశారు. విజిలెన్స్ అధికారులు సీఐ వెంకటరమణ, ఏఈఈ ఎల్.రవీంద్రనాథ్ తనిఖీలు చేపట్టారు తనిఖీలో బియ్యం 12 క్వింటాళ్లు, కంది బేడలు 13 కేజీలు, రాగులు 82 కేజీలు, పామాయిల్ 13.50 లీటర్లు తక్కువ ఉన్నట్లు గుర్తించామని అధికారులు తెలిపారు.

కుల గణన వేగవంతం చేయండి


మాట్లాడుతున్నఈఓఆర్డీ వెంకటేశ్వర్లు

యాడికి: కుల గణన సర్వేను వేగంగా పూర్తి చేయాలని తహసీల్దార్ బాలమ్మ, ఈఓపీఆర్డీ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ఎంపీడీఓ సమావేశ భవనంలో మండలంలోని వీఆర్వోలు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో కులగణనపై సమావేశం నిర్వహించారు.

పుట్లూరు: కులగణన కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని డీఎల్‌డీఓ ఓబుళమ్మ తెలిపారు. మంగళవారం మండలం కేంద్రంలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తహసీల్దార్ మోహన్‌కుమార్, ఎంపీడీఓ యోగానందరెడ్డి, ఎంఈఓ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: ఈ నెల 27 నుంచి నిర్వహించే కుల గణన కార్యక్రమం పక్కాగా నిర్వహించాలని తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ తేజోత్స్న పేర్కొన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాయలంలో కుల గణన నిర్వహణ ప్రక్రియపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏఎస్‌ఓ పోతిరెడ్డి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

బేల్దారి ఆత్మహత్య


కాశింపీరా (ఫైల్)

పామిడి: ఓబుళాపురంలో మంగళవారం ఓ బేల్దారి ఆత్మహత్య చేసుకున్నాడు... గ్రామానికి చెందిన కుళ్లాయప్ప, రమీజాబీ దంపతులకు ఇద్దరు కుమారులు కాశింపీరా, అమీర్‌బాషా. కాశింపీరా(32) తమ పొలం రెండు ఎకరాలతో పాటు కౌలుకు మరో 3 ఎకరాలు తీసుకొని పత్తిపంట సాగు చేసేవాడు. మరోవైపు బేల్దారి పని చేసేవాడు. పంట పండకపోవడం, పనులు లేక దాదాపు రూ.లక్షలు అప్పులయ్యాయి. అప్పులు ఎలా తీర్చాలో తెలియక ఇంట్లో గవాక్షానికి ఉరేసుకున్నాడు. మృతుడికి భార్య ఫక్రుబీ, ఇద్దరు కుమారులున్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

దుకాణాల్లో వరుస చోరీలు

గుత్తి: స్థానిక గుంతకల్లు రోడ్డులోని ఏడు దుకాణాల్లో సోమవారం అర్ధరాత్రి వరుస చోరీలు జరిగాయి. స్థానికులు చంద్రశేఖర్, నాగరాజు నిర్వహిస్తున్న దుకాణాలతో పాటు రూపా మెడికల్ స్టోర్, ఎంఎం మెడికల్స్, నాగేశ్వరరెడ్డి హోటల్, శ్రీరాములు ఫర్టిలైజర్ షాపుల తాళాలు బద్ధలుగొట్టి లోపలకు ప్రవేశించారు. మొత్తం రూ. 7 వేలు నగదుతో పాటు కొన్ని విలువైన వస్తువులను దుండగులు అపహరించుకెళ్లారు. అలాగే గుత్తి ఆర్ఎస్‌లోని మణికంఠ హోటల్‌కు కన్నం వేసి రూ.6,500 నగదు అపహరించారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని పరిశీలించారు. క్యాస్ టీం వేలి ముద్రలు సేకరించింది. ఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో క్రీడాకారుల ప్రతిభ



పథకాలు సాధించిన తైక్వాండో క్రీడాకారులు

తాడిపత్రి అర్బన్: 19,20 తేదీల్లో గుంటూరు జిల్లా తెనాలిలో జరిగిన 41వ సబ్ జూనియర్, 6వ క్యాడెట్ రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో తాడిపత్రికి చెందిన క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచారు. పోటీల్లో ఎం.సందాని అనే క్రీడాకారుడు అండర్ 38 సబ్ జూనియర్ విభాగంలో బంగారు పతకం కైవసం చేసుకుని జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికయ్యాడు. తెనాలిలో నిర్వహించిన పోటీల్లో హర్షవర్ధన్‌రెడ్డి, నియాజ్, ప్రణతి రజిత పథకాలు, అలేఖ్య, హనీ, లోకేష్‌గౌడ్, రాకేష్, శ్రీనివాస్, కళ్యాణ్, సహస్ర, రోహిత్ కాంస్య పథకాలు సాధించినట్లు కోచ్ సాయి తెలిపారు.

శింగనమల: సలకంచెరువు జెడ్పీ హైస్కూల్ విద్యార్థి సీ.పూజిత రాష్ట్రస్థాయిలో కర్నూలులో జరిగిన రగ్బీ అండర్–14 విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిందని పీడీ నరసింహారెడ్డి తెలిపారు. హెచ్ఎం ఎలిజిబెత్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. ఇదే పాఠశాలకు చెందిన వేదశ్రీ అండర్–14 విభాగంలో అన్నమయ్య జిల్లా చిట్వేల్లో జరుగుతున్న కబడ్డీ పాల్గొననుంది.

సంక్షిప్త సమాచారం

వైభవంగా గ్రామోత్సవం

గుంతకల్లు రూరల్: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మంగళవారం కసాపురంలో గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ ముఖ మండపంలో నంద్యాల జిల్లా, బేతంచెర్లకు చెందిన కోదండ రామస్వామి సేవ భక్త బృందం హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. సాయంత్రం నెట్టికంటి ఆంజనేయస్వామి వారిని ఒంటె వాహనంపై కొలువుదీర్చారు. ఆలయ ఈవో పట్టెం గురుప్రసాద్, ధర్మకర్త సుగుణమ్మ గ్రామోత్సవం ప్రారంభించారు.

శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని వినతి

గుంతకల్లు రూరల్: పట్టణంలోని క్రైస్తవులకు శ్మశానవాటిక స్థలాన్ని కేటాయించాలంటూ మంగళవారం యునైటెడ్ క్రిష్టియన్ వెల్ఫేర్ ఫోరం ఆధ్వర్యంలో తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

ఘర్షణలో ఇద్దరికి గాయాలు

గుంతకల్లుటౌన్: స్థానిక పోర్టర్స్‌లైన్‌లో మంగళవారం మధ్యాహ్నం జరిగిన ఘర్షణలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఖలీల్, మెకానిక్ దౌలాల కుటుంబీకుల మధ్య నెలకొన్న చిన్నపాటి వివాదం ఘర్షణకు దారితీసింది. ఇరువర్గాలకు చెందిన ఆసీఫ్, బషీరున్నీసాకు గాయాలయ్యాయి. ఆసీఫ్ తలకు బలమైన గాయం కావడంతో ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తర్వాత అనంతపురం తీసుకెళ్లారు.

టికెట్ లేని ప్రయాణం నేరం

గుంతకల్లు: టికెట్ లేకుండా ప్రయాణించడం చట్ట రీత్యానేరమని డీసీఎం సోమశేఖర్ హెచ్చరించారు. మంగళవారం గుంతకల్లు డివిజన్ టిక్కెట్ చెకింగ్ స్టాఫ్ ఆధ్వర్యంలో గుంతకల్లు, ధర్మవరం, రాయచూర్, డోన్ సెక్షన్‌లో 32 చెకింగ్ స్క్వాడ్‌తో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. డీసీఎం మాట్లాడుతూ ఆయా సెక్షన్‌లో 815 మంది టిక్కెట్ లేని ప్రయాణికులను గుర్తించి రూ.5,04,450 వసూలు చేశామన్నారు.

వ్యక్తిపై దాడి

పెద్దవడుగూరు : మండల కేంద్రంలో మంగళవారం జరిగిన దాడిలో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన రాజు భార్యతో సుధాకర్‌రెడ్డి అనే వ్యక్తి సన్నిహితంగా ఉండేవాడు. ఈ విషయంపై పలుమార్లు రాజు సుధాకర్‌రెడ్డిని హెచ్చరించారు. ఈక్రమంలో మంగళవారం పొలం వద్ద సుధాకర్‌రెడ్డి, రాజు గొడవపడ్డారు. ఈక్రమంలో రాజు సుధాకర్‌రెడ్డిపై కొడవలితో దాడి చేయబోగా సుధాకర్‌రెడ్డి తండ్రి లక్ష్మీనారాయణరెడ్డి అడ్డుపడ్డాడు. చేతికి గాయాలుకావడంతో లక్ష్మీనారాయణరెడ్డికి ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

పామిడి: అనంతపురం సర్వజనాసుపత్రిలో ఓ మహిళ మృతి చెందింది. వివరాలు.. స్థానిక కొత్తబస్టాండ్ సమీపాన నివాసమున్న పురుషోత్తమ్ భార్య వెంకటమ్మ(45) కడుపునొప్పి తాళలేక సోమవారం విషద్రావకం తాగింది. కుటుంబ సభ్యులు అనంతపురం తరలించారు. పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతి చెందింది. మృతురాలికి భర్త, ముగ్గురు పిల్లలున్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

వ్యక్తికి తీవ్రగాయాలు

యాడికి: రాయలచెరువులో బైక్‌పై వస్తున్న ఎండీయూ ఆపరేటర్ మహీంద్రను మంగళవారం గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని కుటుంబ సభ్యులు అనంతపురం తీసుకెళ్లారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

గుత్తి: ఎస్ఎస్‌పల్లిలోని దుర్గమ్మ గుడి సమీపంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైంది. వివరాలు.. మంగళవారం లక్ష్మీదేవి అనే మహిళ ఇంటిలో విద్యుత్‌షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగాయి. ఘటనలో ఎలక్ట్రికల్ పరికరాలు దగ్ధమయ్యాయి. గుంతకల్లు అగ్నిపమాక సిబ్బంది ఘటనస్థలికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. అయితే అప్పటికే రూ.లక్ష విలువైన నష్టం వాటిల్లినట్లు బాధితురాలు వాపోయింది. ఈమేరకు పోలీసులకు ఫిర్యాదు చేసింది.

అంజలీనగర్‌లో చోరీ

గుంతకల్లు రూరల్: గుంతకల్లులోని అంజలీనగర్‌లో చోరీ జరిగింది. వివరాల్లోకి వెళితే అంజలీ నగర్‌లో నివాసం ఉంటున్న ద్వారకానాథ్‌రెడ్డి పెండేకల్లు రైల్వే స్టేషన్‌లో సిగ్నల్, టెలీ కమ్యూనికేషన్ ఎంసీఎంగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈయన తన భార్య పిల్లలతో కలిసి ఇంటికి తాళం వేసి ఈనెల 18న బంధువుల వివాహం కోసం కర్ణాటకలోని చిత్రదుర్గకు వెళ్లాడు. మంగళవారం ఇంటికి వచ్చి చూడగా చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు ఘటనస్థలిని పరిశీలించారు. ఇదిలా ఉండగా ఇంట్లో విలువైన వస్తువులు ఏమీ ఉంచలేదని, తన భార్య వస్తే ఏఏ వస్తువులు చోరీ అయ్యాయో తెలుస్తుందని బాధితుడు పేర్కొన్నాడు.

బుగ్గ రామలింగేశ్వరుడి ఆదాయం రూ.6 లక్షలు

తాడిపత్రి అర్బన్: బుగ్గ రామలింగేశ్వరస్వామి హుండీ ద్వారా రూ.6,09,886 ఆదాయం వచ్చినట్లు ఈఓ సుబ్రమణ్యం తెలిపారు. మంగళవారం ఆలయం కల్యాణ మండపంలో దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ జె.లక్ష్మీనారాయణ, ఈఓ ఆధ్వర్యంలో హుండీ కానుకలను లెక్కించారు.

ఓపీఎస్‌పై సమ్మె బ్యాలెట్

గుంతకల్లు: పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సమ్మె బ్యాలెట్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ గుంతకల్లు డివిజన్ ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్ తెలిపారు. యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం నుంచి రెండు రోజులపాటు సమ్మె బ్యాలెట్ కార్యక్రమాన్ని చేపట్టారు.